116108801

దుష్టగుణములు వదలిన శిష్టుడగును
చింత వదలిన దొరకును చిత్తశుద్ధి
త్యాగ గుణమున్న స్వచ్ఛంద తత్త్వమబ్బు
పరువ బోకుడు ఇటువంటి మంచిమాట

ప్రేమస్వరూపులారా!

నాస్తి నాస్తి మహా భాగా కలికాల సమం యుగం
స్మరణాత్ చింత నాదేవ ప్రాప్తాహి పరమాం గతిః.

పరమగతిని మనము పొందవలెనన్న ఈ కలియుగమున సులభమైన మార్గము ఒక భగవన్నామమే. ఇది కలియుగము. పరిపూర్ణ కల్మషముతో నిండిన యుగము. అశాంతిలోని ప్రశాంతి, ప్రశాంతిలోని పరంజ్యోతి, పరంజ్యోతియే పరమాత్మ స్వరూపమని. అశాంతి యందే ప్రశాంతి, ప్రశాంతి యందే ప్రకాంతి, ప్రకాంతి యందే పరంజ్యోతి అనే సత్యమును మనము విస్మరించరాదు. ఇంతటి అజ్ఞానముతో, ఇంతటి అంధకారముతో కూడిన యుగము మరి ఏ యుగము కూడ కనుపించుటలేదు. ఇట్టి అజ్ఞాన అంధకారముతో కూడిన ఈ కలియుగములో ఒక సులభమైన మార్గము చేత అంధకారమును, అజ్ఞానమును దూరము గావించే ఒక శక్తి ప్రకాశిస్తూ వున్నది. అదే నామ జ్యోతి.

హరేర్నామైవ హరేర్నామైవ నామైవ కేవలమ్
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా.

నామస్మరణ కంటె ఈ కలియుగమునందు మరొకటి రక్షించేది గాని, జ్ఞానమార్గమున ప్రవేశపెట్టేది గాని దివ్యత్వము లోపల ప్రవర్తనలో గుర్తింపజేసేది గాని మరొక్కటి లేదు. ఒక గులాబి పుష్పమును మనము చూచినప్పుడు దాని అందమైన రంగు, సుందరమైన పుష్పము, ఆనందమైన సుగంధము మన హృదయములో చేరిపోతుంది. అదే పుష్పమును మనము ప్రత్యక్షముగా దర్శించినప్పుడు, వాడిపోయిన దళములు, దానియందుండిన ముండ్లు కూడను మనకు గోచరిస్తూ వుంటాయి.

ప్రత్యక్షములో ఒక విధమైన గౌరవము, భయము, ఆందోళన మనకు పొరంబడమవుతుంది. అదే విధముగనే భగవత్ రూపమునందు వుండిన ఆందోళన, భయము ఈ యొక్క నామమునందు వుండదు. నామము యథేచ్ఛగా స్మరించవచ్చు. ఈ నామము సర్వులకు కూడను లభ్యమయ్యే స్థానము. ఇది మధురాతి మధురమైన స్వరూపము. పాపి పరమాత్మను చేరుటకు వీలుకాదు కాని పాపి కూడా సులభముగా నామమును అందుకొనుటకు సాధ్యమవుతుంది. ఎట్టి మానవుడైనా కూడను అత్యంత సులభమైన మార్గము, ఈ నామమును పొందటానికి సాధ్యమవుతుంది. కొన్న వస్త్రము కంటె కొనే ధనము చాలా విలువైనది. ధనమును మనము సంపాదించినామంటే వస్తువులను ఏనాడైనా మనము, ఎప్పుడైనా మనము

116108802

పొందవచ్చును. అదే విధముగా యీ నామధనమును మనము సంపాదించుకున్నమంటే రూపమనే వస్తువును యెప్పటికైనా మనము సాధించవచ్చు. ఈ నామ ధనమును సంపాదించుకునే విధానమును మనము నిత్యము కొన్ని విధములైన విచారములతో దీనిని అభివృద్ధి గావించుకోవాలి. కొందరు యోగమును, కొందరు ప్రాణాయామమును, కొందరు యజ్ఞములు, కొందరు మరి కొన్ని విధములైన సాధనలు సలుపుతూ వుంటారు. ఈ యోగ, యజ్ఞ, ప్రాణాయామముల యొక్క మార్గములు అడుగడుగున కూడను, మెట్టు మెట్టున కూడను కొంత జారిపడుటకు అవకాశము వుంటుంటాది. ఇన్ని చేసియు కూడను ఫలమును పొందుదుమా లేదా అనే సందేహమును మనయందు వదలకుండా వుంటుంది. ఎట్టి యోగములు, యెట్టి ప్రాణాయామములు, ఎట్టి యజ్ఞములు, ఎట్టి తపస్సులు కూడను చేయక పోయినప్పటికి యీ అన్నింటియందును వున్న ఫలస్వరూపము యీ ఒక్క నామస్మరణ చేతనే పొందవచ్చును. ఇట్టి పవిత్రమైన నామతత్వాన్ని, నామ మహిమను మనము కొంతవరకు గుర్తించటానికి ప్రయత్నించాలి.

నామము చేత నామిని మనము సులభముగా పొందటానికి వీలవుతుంది. భగవన్నామాన్ని గుర్తించటానికి సర్వులకు సాధ్యము కాదు. మనము కొత్త వ్యక్తిని చూడాలనుకున్నప్పుడు అతని యొక్క గుర్తులు, అతని యొక్క రూపము మనకు అనుభూతిలో లేవు. అట్టి సమయమున అతని నామము మాత్రమే మనము కొంతవరకు జ్ఞప్తియందుంచుకున్న యేనాటికైనా ఆ వ్యక్తిని మనము చూడటానికి సాధ్యమవుతుంది. కనుకనే నామము చేత యెంత లభ్యము కానటువంటి తత్వమును కూడను మనము లభ్యము గావించుకోటానికి వీలుంటుండాది. కాశీలో మహా తత్వవేత్త, మహాజ్ఞాని, వేదాంత శిరోమణి అయిన ఒక వ్యక్తి వుండేవాడు. ప్రకాశనందని. ఇతడు వేద వేదాంగములన్ని చదివి మహా గొప్ప విద్వాంసుడని పేరు పొందాడు. కాశీక్షేత్రమునకే విఖ్యాతి గాంచాడు. కట్టకడపటికి యీ గ్రంథపరిచయము చేత అతని యొక్క హృదయాన్ని పూర్తి కల్మషము గావించుకున్నాడు. కేవలము వాక్యములు మాత్రమే తప్ప అనుభూతులు యేమాత్రము కూడను లేవు. ఆచరణ అంతకంటె లేదు. కాని యీ ప్రాకృతమైన దృశ్యములోపల యితనికంటె గొప్పవాడు లేడని ప్రఖ్యాతిని గాంచాడు. కడపటికి తన స్వానుభవములతోనే పరాభవము పొంది, యిందులో యేమాత్రము సరైన సారము, సరైన శక్తి లేదని గుర్తించి ఆనాటి నుండి నామస్మరణను ప్రారంభించుకున్నాడు. ప్రేమ యేవిధముగా ఆవిర్భవిస్తుంది. నామము చేతనే ప్రేమ మనలో ఆవిర్భవిస్తుంది. ఈ ప్రేమయే పరమాత్మని కడకు గొనిపోతుంది. ఈ ప్రేమలో మునిగిన మానవునకు యే ప్రమాదము కూడను వుండదు. గంగలో నిల్చిన మానవునకు తీక్షణమైన సూర్యకిరణములు యేమాత్రము బాధించవు. నీటికి గట్టున వున్నవానికే యీ కిరణములు బాధిస్తుంటాయి. పరిపూర్ణ ప్రేమలో మునిగిన మానవునకు యీ మాయా శక్తులు యేమాత్రము బాధించవు. ప్రేమకు దూరమైన వ్యక్తిని మాత్రమే మాయ బాధిస్తుంది. కనుక ప్రేమ తత్వాన్ని యీ నామస్మరణ ద్వారా మనము అభివృద్ధి గావించుకోవాలి.

మనకు యీ ప్రేమ తత్వము చేత అనేక విధమైన శక్తులు కూడను ఆవిర్భవిస్తా

116108803

ము. ప్రేమను పెంచుకోటం చేత రాగద్వేషములు మనలో నశించి పోతాయి. రాగద్వేషములు మనలో నశించినప్పుడు శాంతి భావములలో చేకూరుతుంది. ఈ శాంతము చేతనే మనము సర్వసౌఖ్యములు అనుభవించ వచ్చును. మూడంతస్తుల మేడపైన కూర్చున్నవానికి చుట్టూ యెన్ని ఘోరమైన పులులు, సింహములు తిరుగాడుతున్నప్పటికి యేమాత్రము భయపడడు. ఈ ప్రపంచము అయు క్రూర మృగములతో నిండిన దట్టమైన అడవి వంటిది. కామ క్రోధ లోభ మద మాత్సర్యములనే మృగములు సర్వత్రా సంచరిస్తూనే వుంటున్నవి. కనుక మనము ప్రేమ, నామము, విశ్వాసము అనే మూడంతస్తుల లోపల మనము ప్రవేశించినా మంటే యీ మృగముల బాధ మనము యేమాత్రము అనుభవించము. విశ్వాసము అత్యవసరము. విశ్వాసము లేని వానికి ప్రేమ అర్థముకాదు. ఈ ప్రేమ చేతనే దివ్యత్వాన్ని యింత్తేనా మనము సాధించవచ్చును. ఈ కలియుగ ప్రభావమువలన యీ ప్రేమకు అత్యంత దూరములో మనము జీవిస్తున్నాము. ఈ ప్రేమ నాది నావారు అనే తుచ్ఛమైన, సంకుచితమైన స్థానము వరకే ప్రయాణము చేస్తున్నది. మానవులందరు ఒక్కటే అనే విశాలమైన భావము విస్మరిస్తూ వుంటున్నది. బాహ్యమైన సాధనలతో యిది భ్రమిస్తూ వుంటున్నది. కేవలము నామస్మరణ కూడను కృత్రిమమైన నామస్మరణగా artificial గా చేయకూడదు పూర్ణ నమ్మకము చేత, పరిపూర్ణమైన ప్రేమ చేత, పరమాత్మని పొందాలని అభిరుచి చేత యీ నామాన్ని మనము వుచ్ఛరించాలి. నామములో లేని శక్తి మరొక దానిలో కనుపించదు. కనుక నామస్మరణ అనేది మానవుని విశాలమైన వ్యక్తిగా రూపొందింప చేస్తుంది. నామము చేస్తూ చేస్తూ జగత్తులోనే తాను లీనమై పోతాడు. జగత్తు కూడను తనలో లీనమై పోతుంది. ఈ జగత్తే ప్రత్యక్షమైన మాతృదేవి. ఈ జగత్తు మాతృస్వరూపిణి. పురుషుడనేది భక్తి స్వరూపిణి. ఈ రెండింటి సన్నిహిత సంబంధ బాంధవ్యము చేతనే మానవత్వమనే దివ్యత్వము మనకు ప్రాప్తిస్తూ వచ్చింది. దేహమనే పురములో శయనించిన వాడే పురుషుడని. దీనికి స్త్రీ పురుష లింగ భేదములు లేవు ప్రకృతంతయు కేవలము స్త్రీ స్వభావమే. దుఃఖము వస్తే స్త్రీ యేడుస్తుంది పురుషుడు యేడుస్తాడు. ఆకలైతే పురుషుడు భుజిస్తాడు, స్త్రీ భుజిస్తుంది. కోపతాపముల చేత పురుషుడు వుద్రేకుడౌతాడు. స్త్రీలు వుద్రేకులౌతారు. ఈ గుణములు యిరువురి యందును సమముగానే వుంటున్నవి. పురుషత్వమునకు తగిన ప్రత్యేకమైన గుణము వీరియందు యేమిటున్నది. కేవలము లింగ భేదమే గాని గుణ భేదములు గాని, వృత్తి భేదములు గాని, మానసిక భేదములు గాని వీరియందు కానరావు. కావున అందరు కూడను స్త్రీ స్వరూపులే. ప్రతి మానవుని యందు బలహీనత వుండటం చేతనే యితను కూడను అబలుడే. కనుకనే యీ అబలత్వమైన మానవత్వానికి దివ్యత్వమైన బలములో కూడిన శక్తి అందరియందు ఆవిర్భవింప చేసుకోవాలి.

ముఖ్యముగా మానవుడు గుర్తించవలసిన విషయము ప్రతి విషయములందు కూడను తనను తాను పోల్చుకొనుటకు ప్రయత్నించాలి. ఈ పోలికలతో భూజాతయైన సీత రావణునకు బోధించినది. ఆమె భూజాత. ఆమెనే సీత. ఆమెనె ప్రకృతి స్వరూపిణి. ఇట్టి ప్రకృతి స్వరూపిణియైన సీత రావణాసురుడు అనేక విధములైన భ్రాంతుల చేత ఆమెను పొం

116108804

...టుకు ప్రయత్నించాడు. ఒకానొక దినము ఆమెను సమీపించి తన యొక్క శక్తిని, తన యొక్క సామర్థ్యములు, తన యొక్క వైభవములు అనేక విధములుగా వర్ణిస్తూ వచ్చాడు. నేను గొప్ప విద్యావంతుడను అరువది నాలుగు విద్యలు చదివిన వాడను, జగత్తులో లేని గజకర్ణ, గోకర్ణములను కూడా నేను చదివిన వాడను. పక్షి భాష, మృగ భాష కూడను తెలిసిన వాడను అని అనేక విధములుగా తనను తాను వర్ణించుకుంటూ కూర్చున్నాడు. రావణా! నీ తుచ్ఛ విద్యలు, నీ తుచ్ఛ శస్త్రము నా భర్త ముందు తక్కువగా కనుపిస్తాయి. ఒక్క విషయాన్ని నీవు చక్కగా గుర్తించిన వాడవైతే సర్వవిద్యలు తెలుసుకున్న వాడవౌతావు. నీ మండోదరినే పరపురుషుడు అపహరించినప్పుడు నీ మనస్సు యేరీతిగా వుంటుందో ఆలోచించుకోమంది. ఇతరుల స్త్రీని నీవు అపహరించినప్పుడు ఆ పురుషుడు యెన్ని బాధలకు గురౌతాడో, యెన్ని విధములైన దుఃఖములకు గురౌతాడో నీవు కొంత యోచించుకున్నావా? ఇతరులు నిన్ను యేరీతిగా గౌరవించాలని భావిస్తావో నీవు మొట్టమొదట ఇతరులను గౌరవించటానికి ప్రయత్నించాలి. ఇతరులు యేది చేస్తే మంచిదని నీవు భావిస్తావో ఆ మంచిని నీవు మొట్టమొదట చేసి చూపించాలి. కేవలము నీ యొక్క స్వార్థ స్వప్రయోజన నిమిత్తమై నీయొక్క అహంకారముచేత యీ విధముగా వర్ణిస్తున్నావే గాని పరుల యొక్క మంచి బిడ్డలను నీవు యేమాత్రము గుర్తించటానికి ప్రయత్నించటం లేదు. తన దోషములను కప్పిపుచ్చుకొని, పరులలో లేని దోషములను నీవు అభివృద్ధిగావించటానికి ప్రయత్నిస్తున్నావు. ఆత్మవిద్యకు యిది విరుద్ధమైనది. ఏ విషయములో కూడను యితరులకు యే విధమైన కష్టము కలిగినప్పుడు యే విధముగా అది మొట్టమొదట తనదిగా భావించుకోవాలి. తనకు నష్టములు సంభవిస్తే తాను యే విధమైన దుఃఖానికి గురౌతాడో అదే విధముగా యితరులకు కష్టము కలిగినప్పుడు వారు యీ దుఃఖమునకు గురౌతారనే భావము తాను అభివృద్ధిగావించుకోవాలి. అట్టి విచక్షణా శక్తి లేని నీ విద్యలన్ని కూడను తుచ్ఛమైన విద్యలు. కేవలము భౌతికమైన విద్యలేగాని యివి సరైన విద్యలు కావని నిర్ణయించింది యీ రావణుని. ఆమె మరొక పదము కూడను చెప్పింది. రావణా! నేను కేవలము ఒకరికి మాత్రమే కాదు మాతృదేవిని, జగత్తుకే మాతృదేవిని. నీకు కూడను తల్లితో సమానురాలను. ఈ విధమైన మాతృమూర్తిని యీ విధముగా హించింటము నీకు న్యాయము కాదు. నీ విద్యలకు సరైన గౌరవము కాదు.

ఈ సత్యాన్ని గుర్తించిన హనుమంతుడు రావణుని సమీపించినప్పుడు రావణునికి యీ మాతృదేవి యొక్క తత్త్వాన్ని బోధిస్తున్నాడు.

లోకమునకు తల్లిరా ఈ సీతమ్మ నీకు చూడగ తల్లిరా
లోకమాతను దెచ్చినప్పుడు, పాతకము నాడిగట్టుకొంటివి
ఏక శరమున నీదు శిరములు, ఏకమారుగ ద్రుంచు రాముడు
బుద్ధి చెప్పెద రావణా, ఈ లంక నీకింక లేదుర దుర్గుణా.

సీతతో సంభాషించితి రాముల ముద్దుటుంగర మందించితి
పాతకుడని వనము గాచిన బడుగు రాక్షసుల చంపి నా

116108805

కోతినంచు నాతో పోరి రాచ పురికాయి రాక్షసలు
బుద్ధి చెప్పెద రావణా యీలంక నీ కింక లేదుర దుర్గుణా

కడపటికి ఒక్కటి మాత్రమే చెప్పాడు.

నీ పది తలలు వూడే తరు నీవిప్పుడు చేసెదర్పరు చూడు
యిది కదా నేను చూడవలెనని యింద్రజిత్తు చేత చిక్కితి
పదే పదే నీకేల చెప్పుదు ప్రాణములు నీసొమ్ము కాదురా
బుద్ధి చెప్పెద రావణా యీ లంక నికింక లేదుర దుర్గుణా.

నము నీ చేతిలో లేదు. పరమాత్మ చేతిలో వుంటున్నది. నేటికైనా గుర్తించుకొని పరమాత్మని ర్థించు. పరమాత్ముడు ఎక్కడ వున్నాడని సందేహము నీకక్కరలేదు.

సర్వత్రా వుండిన పరమాత్మని నీవు గుర్తించాలంటే సర్వశక్తి మయమైన నామాన్ని వుచ్చరించమన్నాడు. ఒక్క నామము నీవు వుచ్చరిస్తే సర్వము నీవు అనుభవించిన వాడవౌతా వృక్షము వేళ్లకు నీరు పోస్తే కొమ్మలు, రెమ్మలు, కాయలు, ఫలములు పోషించిన వాడవౌతావు. యీ జగత్తునకు నామమే ఒక బీజము. ఈ నామమనే బీజమునుండియే జగత్తనే వృక్షము ర్భవించింది. ఈ జగత్తనే వృక్షములోపల యనేక విధములైన ప్రాంతములనే పత్రములంతా కూడ ఆవిర్భవించాయి. ఇందులో మన సంకల్పములనే పుష్పాలు పూస్తున్నాయి. సంకల్పములనే పు ష్పాలే కాయలనే రూపాన్ని ధరిస్తుంది. ఆ కాయలే జీవులు. ప్రతి కాయ యందు కూడను తిరిగి విత్తనము చేరి వుంటున్నాది. పుట్టినది ఒక విత్తనమే ఎన్ని కాయలు కాచెనో అన్నివిత్తనములు ములో ప్రవేశిస్తున్నాయి. దీనినే భగవద్గీతయందు బీజంమాం సర్వభూతానాం అన్నాడు. నామ రూపమైన నాబీజమే సర్వుల హృదయములో కూడను నామస్వరూపమైన విత్తనముగా రూపొం దుతున్నాది. ఒక్క విత్తనము యిన్ని విత్తనములుగా యీరీతిగా మారినాయి. అదే ఏకోహం బహు స్యాం ప్రజాయేయేతి అని. ఒకరే అనేక రూపములు ధరిస్తూ వచ్చాడు. కాని యీనాటి మానవులు అనే గ్రంధములు పఠిస్తున్నారు, అనేక రచనలు వ్రాస్తున్నారు కాని సత్యాన్ని గుర్తించటానికి ప్రయత్నించ టంలేదు

సకల శాస్త్ర పురాణా సంగ్రహ వేత్తయై
వేదాంతములు నేర్చు విప్రుడైన

శుద్ధమైన విప్రత్వము వారు పాటించినప్పటికిని, ఆచరణ అత్యవసరమైనదనే సత్యాన్ని విస్మరిస్తున్నా ఆచరణ లేని విద్యలు వ్యర్థములు. ఏ కించిత్తైనా కూడను ఆచరించటానికి ప్రయత్నించాలి.

దివ్యాత్మస్వరూపులారా! అనేక విధములైన గ్రంధములు పఠించి మనము కాల వ్యర్థము చేయనక్కరలేదు. ఒక చిత్తశుద్ధి చేత పరమాత్మని నామము చేయండి. ఆ నామ ము చేతనే మనము సర్వము ఆనందమును అనుభవించవచ్చు. నీ నిత్యజీవితములో అనిత్యమైన పదార్థములను నీవు అనుభవించవచ్చు. అవి అనుభవిస్తూ అవి కూడను భగవంతుని శక్తి లే. అవి కూడను భగవంతుని యొక్క యిష్టములో అనే సత్యాన్ని మానవము విస్మరించరాదు. ఒక చిన్న

116108806

ఉదాహరణము. పశుల కాపరి గ్రామమువారి పశువులన్నీ తోలుకుపెడతాడు. ఆ తోలుకు పోయిన
పశుల కాపరులంతా కూడను పచ్చని బయళ్ళలోపల వాటిని వదలిపెడతారు. ఆ కాపరి పిల్లలంతా
ఒక వృక్షము క్రింద కూర్చొని నా ఆవుకు జబ్బు చేసింది, నా ఆవు తప్పించుకు పోయింది, నా ఆవు యీ
నుతుంది యీ విధమైన పదముల చేత తమ ఆవులుగా తమ యొక్క ప్రోపర్టీగా తాము అనుభ
విస్తూ వుంటారు. ఈ నా ఆవు, నా పశువు అని అనుకోటం చేత వానికి యేమి నష్టము గాని, ఆదాయ
ముగాని లేదు. వానికి మొదలే తెలుసు యీ ఆవు ఫలాని వారి ఆవు అని యజమాని పేరని కూడను
తెలుసు. దీని యొక్క యజమాని మరొకడు కలడని విశ్వసించి కూడను తన చేతిలో వుండినం
త వరకు మాత్రమే ఇది నాది అనే సంబంధము అభివృద్ధి పరచుకుంటాడు. అదే విధముగా
మనము యీ జగత్తులోపల యీ నా బిడ్డ, నా భార్య, నా భర్త, నా కుమారుడు అనేది నీవు వుప
యోగించుకోవచ్చుగాని దీని ద్వారా యేవిధమైన దుఃఖము గాని, ఆనందముగాని యే మాత్రము తా
ను సంబంధము వుండకూడదు. అందరూ భగవంతుని బిడ్డలే. అందరూ అతను అనుగ్రహిం
చిన ప్రసాదములే. అని యీ దైవ భావము చేత దీనిని పరిపూర్ణముగా భావించుకున్నామంటే
ఏ దుఃఖము కూడా మనలో ప్రవేశించుటకు అవకాశము వుండదు. నీ కర్తవ్యమును నీవు
నిర్వర్తించుకుంటూ కూడను యీ విధమైన భావములు నీవు అభివృద్ధి గావించుకోవాలి.

కానీ యీనాడు తల్లిప్రేమ, తండ్రిప్రేమ, బంధుప్రేమ అనేది ఒక విధమైన
...ర రంగముగా అనుభవిస్తున్నాము. భగవంతునికి అర్పితమని చెప్పిన కేవలము సంపూర్ణము
గా అర్పితము గావించాలి. కొంత నీది కొంత నాది అని చెప్పి భగవంతుని యీ partner
businessలోపల ప్రవేశపెట్టకూడదు. ఈ పార్టనర్‌షిప్ లోపల అతను ప్రవేశించడు. ద్రౌపది
కూడను ఒక చేతితో తన చీరను గట్టిగా పట్టుకొని హే కృష్ణా కృష్ణా కృష్ణా అని ఒక చేతిలో మాత్ర
మే పిలుస్తూ వచ్చింది. అప్పుడు యీ దృశ్యాన్ని గుర్తించాడు. ఈమె కేవలము ఒక పార్టుటైమ్ డి
వోషన్ గా వుంటుండాది యీమె భక్తి. అర్ధము తన యందు అర్ధము నాయందు వేస్తున్నది. ఈ
బిజినెస్‌లో నేను ప్రవేశించకూడదు. చేస్తే పూర్తి నాకర్పితము చేయాలి. లేక పూర్తి దానిని భరిం
చాలి. ఎంతసేపు ఆమె యింకా ప్రయత్నిస్తుంది. విసుగు పుట్టింది. మనసులోని తత్వాన్ని బాగా
గుర్తించింది. నేనా రక్షించుకునే దానను. భగవంతుడే నన్ను రక్షించాలి అని హే కృష్ణా అని
రెండు చేతులు కలిపింది. ఆ రెండు కలపటం చేత యేమై పోయిందంటే తనయొక్క దశేంద్రి
యములు పరమాత్మకు అర్పితము చేసినట్టుగా అయిపోతుంది. ఐదు కర్మేంద్రియములు, ఐదు
జ్ఞానేంద్రియములు రెండు చేరినప్పుడు యీ దశేంద్రియములు పరమాత్మునికి అర్పితము గావించిం
ది. అప్పుడు వచ్చి రక్షించాడు. సర్వసంగ పరిత్యాగమైనదే యీ సర్వేశ్వరుని యొక్క భక్తికి
ప్రధానమైన కారణము. గజరాజు కూడను అట్లనే. చాలా కాలము ప్రార్థించాడు. ఏ విధముగా ప్రార్థిం
చాడు. ఆ గట్టుపైన వున్న మొగలి చెట్టును తన తొండములో చక్కగా గట్టిగా పట్టుకొని రావె
శ్వరా అన్నాడు, ఒక వంక తన తొండముచేత చెట్టును గట్టిగా పట్టుకొని రావె ఈశ్వర అంటె
ఏ రీతిగా వస్తాడు. తన తొండము పైన తాను భారము వేసుకుంటున్నాడు. నా తొండమే నన్ను

లభిస్తుందని విశ్వసిస్తున్నారు. రావే ఈశ్వరా అని పిలుస్తున్నారు. ఈ వ్యాపారములో నేను చేరకూడదనుకున్నాడు. కడపటికి ఆ మొగలి చెట్టును వదిలిపెట్టి రావే ఈశ్వరా అని ఎలుగెత్తి పిలిచాడు. అప్పుడు భగవంతుడు వచ్చాడు. భగవంతుడు రావటము పోవటము అనేది వేరు లేదు. ఎక్కడ చూచినా వుంటున్నాడు. మన దృష్టి అతనిపై పడినప్పుడు అతని దృష్టి మనపైన పడుతుంది. అదే సుదర్శన చక్రము పంపాడని మన పురాణములలో వ్రాస్తుంటారు. సుదర్శనమనగా అదొక చక్రము కాదు. సు-దర్శనము మంచి చూపు అని. నీ చూపు భగవంతునిపైన పడినప్పుడు భగవంతుని చూపు నీపైన పడింది. నీ చూపు భగవంతునిపైన పడకుండినంత వరకు కూడను భగవంతుని చూపు నీపైన పడదు. కనుక భగవంతుడు సర్వత్రా వుంటున్నాడు. అయితే నీ భావము దేనిపైన ప్రవేశపెట్టాలి దానికి ఒక్క నామమే ప్రధానమైన ప్రమాణము.

ఒక్క నామ స్మరణ చేత యేవిధమైన దానిని మనము పొందుటకు సందేహము లేదు. ఈ నామ రాజ్యము నందు, ప్రేమ రాజ్యము నందు మోక్షమునకు యేమాత్రము విలువ లేదు. ఈ ప్రేమ రాజ్యము లోపల మోక్షము చాలా చిన్న క్లాసుకు చెందినది. మోక్షము అంటే ఏమిటి మోక్షము. మోహక్షయము కాకుండా మోక్షము లభించాలంటే లభిస్తుందా? కాలినుండి తలవరకు మోహమును పెంచుకొని మోక్షము కావాలంటే యిది భగవంతుని మోసము చేసినట్లే అవుతుంది. నీ మోహమును క్షయము గావించుకో. అప్పుడే ఆత్మైశ్వర్య స్వరూపుడు నీకు ప్రత్యక్షమవుతాడు. చేయవలసిన పనులు చక్కగా చేయక, తలచవలసిన భావములు సరైన రీతి తలచక, దివ్యత్వమంటే యేమిటో అర్థము కాక సంతోషము పొందాలంటే యెట్లా పొందగలవు. తుకారాం చెప్పాడు, రత్నము యొక్క విలువ తెలిసిన వాడే భద్రము చేసుకుంటాడు. రత్నము విలువ తెలియని వాడు యెక్కడైనా పారవేసుకుంటాడు. కనుక మొట్టమొదట యీ నామ రత్నము యొక్క విలువ మనము గుర్తించుకోవాలి. నామ మహిమ సామాన్యమైనది కాదు సకల శాస్త్రములను మథించి అందించిన సుధానిధి యీ నామము. కనుక మన శాస్త్రములను, పురాణములను చదవకపోయినప్పటికి ఒక్క నామము నందు పరిపూర్ణమైన విశ్వాసము పెట్టి నిరంతరము ఆ నామాన్ని జపిస్తూ స్మరిస్తూ వుండినా మంచే యింతకంటె సులభమైన సాధన మరొకటి లేదు. అయితే యీ నామ జపము కృత్రిమమైన నామముగా టేపురికార్డు మాదిరి మనము వుచ్చరించరాదు. టేపురికార్డులో నామము వుంది. కాని నామము వినాలంటే యేమి చేయాలి. కరెంటు దానికి అతికించాలి. ఆ ప్లగ్ లో పెట్టినప్పుడే యీ టేపు పాడుతుంది. తద్వారా మనము మాట వినగలుగుతాము. టేపులో పాటలున్నాయని చెప్పి టేపును ముక్కలు ముక్కలు చేసినా గాని ఒక్క శబ్దమైనా మనకు వినిపించదు. కనుక భగవన్నామమనే ఒక పెద్ద టేపు మన హృదయము లోపల వుంటున్నది. ఆ నామము ప్రేమకు అతికించినప్పుడే అది పవిత్రమైన భావముతో వుచ్చరిస్తుంది. హృదయమునుండి ఆవిర్భవించాలి. హృదయమునుంచి మాత్రమే కాదు. పెదవులనుండి వచ్చిన నామమునకు టేపురికార్డుకు యెంత ఫలితమో నీకు అంతే ఫలితము వస్తుందాది. ఈ నాడు అలా కూడను, మనము ఆచరించే

116108808

కర్మలు కూడను యీ విధముగా కృత్రిమముగానే రూపొందుతున్నాయి. కనుకనే యీ భౌతికమైన జీవితములో, ఐహికమైన లోకములో, మన నిత్యజీవితములో యే విధముగా ప్రవర్తించాలో ఆ ప్రవర్తనను మనము చక్కగా గుర్తించుకుంటే యిదే నిజమైన సాధన. కాని ఆ ప్రవర్తనలోనే దోషములు బయలుదేరుతున్నాయి.

మొట్టమొదట ప్రతి వ్యక్తి కూడను తల్లి తండ్రి వారిని గౌరవించాలి. అదే నిజమైన గమ్యమునకు మార్గము. అదే మిమ్ములను ధన్యము చేస్తుంది. ఇలాంటి పవిత్రమైన మార్గములో మనము కొంత ప్రవేశించి దానిని సరైన రీతిగా మనము అనుభవించినప్పుడే యీ దైవత్వము యొక్క ఆనందము మనము గుర్తించిన వారమవుతాము. బ్రతికి ఉన్నంత కాలము యింత అన్నమైనా పెట్టక యీనాడు చచ్చిన తరువాత యీ యొక్క ఎముకలు, భస్మము తీసుకొని కాశికి పోయి బయలుదేరుతున్నాడు కుమారుడు. బ్రతికి ఉన్నప్పుడు యింత అన్నము పెట్టలేని కుమారుడు గంగలో కలపటానికి వెడుతున్నాడు. ఇది యెంత కృత్రిమమైన యుక్తి. చచ్చిన తరువాత ఆరోపణలు పుష్పములు వేసేదానికంటే బ్రతికి ఉన్నప్పుడు ఒక చిన్న పుష్పముతో నీ తల్లిని పూజించు. బ్రతికి ఉన్నంత కాలము కంటనీరు కార్పించుచు చచ్చిన తరువాత తద్దినాలు పెట్టుకుంటే మనకు వచ్చిన ఫలితమేమిటి? తల్లి దినము యీ తద్దినము.

సద్భక్తులందరు చేరి భగవంతుదాయంచు
చెవుల కింపుగ నుతిచేయు దినము
బాదల వెతలన్ని ప్రీతితో తొలగించి
అన్నదమ్ముల మాడ్కి నున్నదినము
దైవ చింతన చేయు దాసబృందములకు
ప్రీతి మృష్టాన్నము పెట్టుదినము
మహనీయుడెవ్వైన మనకడకేతెంచి
చెలిమి భగవత్కథలు చెప్పుదినము

అసలు దినముగాని తక్కినవన్ని తద్దినాలే. తద్దినము అనగా యేమి? భగవంతుని మరచిన దినము తద్దినము. తద్దినము యెన్నో మనము స్మరించుకుంటున్నాము. ఆ యొక్క తల్లి తండ్రిని స్మరించుకుంటూ ఆదినములో హృదయపూర్వకముగా ఒక చుక్క కంటిధార కారుస్తే యిదే తర్పణము. అట్టి నిజమైన తర్పణములు వదలక మనము యీనాడు వడలు, పాయసము యిష్టమున్నదో ఆనాడంతా తద్దినాలు పెట్టుకుంటున్నాము. మనకు మనం పెట్టుకుంటున్నాము చనిపోయిన వారికి కాదు పెట్టేది. ఈ విధమైన దురాచారములు జగత్తులో యీనాడు అభివృద్ధి కావటం చేతనే నిజమైన భక్తి ప్రపత్తులంతా అడుగంటిపోతున్నాయి. తల్లి తండ్రులను సరైన రీతిలో మనము గౌరవించాలి. పెద్దలను సరైన రీతిలో మనము ఆదరించాలి. అప్పుడే మన జీవితములో నీతి నిజాయితీలు పెరుగుతాయి. నీతి నిజాయితీలు లేకుండా యెన్ని రకములైన ఆడంబరాలు మనము ఆచరించినా యిది భగవత్ తృప్తి కానేరదు. అహంకార ఆడంబరా

116108808

కర్మలు కూడను యీవిధముగా కృత్రిమముగానే రూపొందుతున్నాయి. కనుకనే యీ భౌతికమైన జీవితములో, ఐహికమైన లోకములో, మన నిత్యజీవితములో యేవిధముగా ప్రవర్తించాలో ఆప్రవర్తనను మనము చక్కగా గుర్తించుకుంటే యిదే నిజమైన సాధన. కాని ఆప్రవర్తనలోనే దోషములు బయలుదేరుతున్నాయి.

మొట్టమొదట ప్రతి వ్యక్తి కూడను తల్లితండ్రి వారిని గౌరవించాలి. అదే నిజమైన గమ్యమునకు మార్గము. అదే మిమ్ములను ధన్యము చేస్తుంది. ఇలాంటి పవిత్రమైన మార్గములో మనము కొంత ప్రవేశించి దానిని సరైన రీతిగా మనము అనుభవించినప్పుడే యీ అద్వైతత్త్వము యొక్క ఆనందము మనము గుర్తించిన వారమవుతాము. బ్రతికినంత కాలము యింత అన్నమైనా పెట్టక యీనాడు చచ్చిన తరువాత యీ యొక్క ఎముకలు, భస్మము తీసుకొని కాశీకి పరుగులు తీరుతున్నాడు కుమారుడు. బ్రతికినప్పుడు యింత అన్నము పెట్టలేని కుమారుడు గంగలో కలపటానికి వెడుతున్నాడు. ఇది యెంత కృత్రిమమైన యుక్తి. చచ్చిన తరువాత లారీ లారీలు పుష్పములు వేసేదానికంటె బ్రతికినప్పుడు ఒక చిన్న పుష్పములో నీ తల్లిని పూజించు. బ్రతికినంత కాలము కంటినీరు కార్పించుచు చచ్చిన తరువాత తద్దినాలు పెట్టుకుంటే మనకు వచ్చిన ఫలితమేమిటి? తత్ దినము యీ తద్దినము.

సద్భక్తులందరు చేరి భగవంతుదాయంచు
చెవుల కింపుగ నుతిచేయు దినము
చాదుల వెతలన్ని ప్రీతితో తొలగించి
అన్నదమ్ముల మాడ్కి నున్న దినము
దైవ చింతన చేయు దాసబృందములకు
ప్రీతి మృష్టాన్నము పెట్టు దినము
మహనీయు డెవ్వైన మనకడ కేతెంచి
చెలిమి భగవత్కథలు చెప్పు దినము

ఆదినము దినముగాని తక్కినవన్ని తద్దినాలే. తద్దినము అనగా యేమి? భగవంతుని మరచిన దినము తద్దినము. తద్దినము యెన్నో మనము స్మరించుకుంటున్నాము. ఆయొక్క తల్లి తండ్రిని స్మరించుకుంటూ ఆదినములో హృదయపూర్వకముగా ఒక చుక్క కంటిధార కారుస్తే యిదే తర్పణము. అట్టి నిజమైన తర్పణములు వదలక మనము యీనాడు వడలు, పాయసము యిష్టపడుతుండో ఆనాడంతా తద్దినాలు పెట్టుకుంటున్నాము. మనకు మనం పెట్టుకుంటున్నాము గతించి పోయినవారికి కాదు పెట్టేది. ఈ విధమైన దురాచారములు జగత్తులో యీనాడు అభివృద్ధి అవటం చేతనే నిజమైన భక్తిప్రపత్తులంతా అడుగంటిపోతున్నాయి. తల్లి తండ్రులను సరైన రీతిలో మనము గౌరవించాలి. పెద్దలను సరైన రీతిలో మనము ఆదరించాలి. అప్పుడే మన జీవితములో నీతి నిజాయితీలు పెరుగుతాయి. నీతి నిజాయితీలు లేకుండా యెన్ని రకములైన ఆడంబరాలు మనము ఆచరించినా యిది భగవత్ తృప్తి కానేరదు. అహంకార ఆడంబరా

116108809

[illegible] మనము త్యజించాలి. ఆత్మ తత్త్వాన్ని విశ్వసించాలి. అమ్మానాన్నలను ప్రేమించాలి. ఇదే నిజమైన భక్తి మార్గము. తల్లిప్రేమకే గురికావటం వంటివాడు దైవప్రేమకు యేరీతిగా గురౌతాడు. కనుక భగవంతుడు అందరియందు వుండినప్పటికిని తల్లితండ్రుల యందు ప్రత్యేకమైన దీనిని మన [illegible] అనుభవించటానికి ప్రయత్నించాలి మనము.

కనుక కృత్రిమమైన మార్గములో మనము ప్రవేశించక, మానవులపై పుట్టి [illegible] ప్రజ్ఞాన సుజ్ఞానములతో మనము విలసిల్లి యీ అజ్ఞానములో పడిపోటము యింతకంటె అజ్ఞానము మరొకటి లేదు. లోకము యొక్క పేరు ప్రతిష్ఠలకై మనము యేమాత్రము పాటుపడరాదు. యిది కేవలము రూపనామములతో పుట్టిన దీనిని సత్‌చిత్ ఆనందముల [illegible] తెల్పిస్తున్నాము

పోకన్నానదు దేహము ఏ విధమున పోషించి రక్షించినన్
రాకన్నానవు హాని వృద్ధులు మహారణ్యామునన్ దాగినన్

[illegible] వస్త్రన్నాయి. పోయేవి పోతున్నాయి. అవి మనవి కాదు. మనది అనేది ఒక్కటే అదే సత్ చిత్ ఆనందము. ఈ ఆనందమును మనము భద్రముగా కాపాడుకోవాలి. అదే మన ప్రధానమైన కర్తవ్యము. సర్వుల యందు దేవుడున్నాడనే విశ్వాసము మనము బలపరచుకోవాలి. అన్నింటియందు [illegible] నామ తత్త్వాన్ని బలపరచుకోవాలి. ఈ నామము చేతనే దైవము మనకు లభ్యమవుతాడు కనుక నామ సంకీర్తనము చేత మనయొక్క దివ్యత్వాన్ని మనము గుర్తించి పవిత్రమైన ఆత్మ తత్త్వాన్ని మనము అనుభవించి జగత్తునందు ఆదర్శవంతమైన జీవితాన్ని జీవించటానికి ప్రయత్నించాలని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.